




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట


సోమవారం 24 నవంబర్ 2025



### ఆకృతి శ్రీ వాస్త నిర్మాణాలకు

# పెద్దల అండదండ?

- శిఖం భూములు మాయమైన పట్టించుకోని యంత్రాంగం
- ఇరిగేషన్, హైడ్రా శాఖలు తనిఖీలు చేసిన చర్యలు శూన్యం
- రియాల్టర్ల చేతిలో హెచ్ఎండిఏ, శిఖం భూములు స్వాహా
- సంయుక్త సర్వే జరిపిన రిపోర్టులు బయటకు రాని వైనం
- సీఎం సోదరుడి కనుసన్నల్లో అడ్డగోలుగా బహుళ జాతి నిర్మాణాలు??
- తూతూ మంత్రంగా అధికారుల చర్యలు
- హైడ్రా స్పందిస్తేనే ఆకృతి శ్రీ వాస్త పై చర్యలు..?







ఇరిగేషన్, రెవెన్యూ , అధికారులు సర్వే చేస్తున్న ఫైల్ ఫోటో




ఆకృతి నిర్మాణాలను పరిశీలిస్తున్న హైడ్రా ఇరిగేషన్ డి ఈ అర్చన (ఫైల్ ఫోటో)

## కలెక్టర్‌కు సమర్పించిన తప్పుడు రిపోర్ట్

**సంగారెడ్డి/ జిన్నారం మేజర్ న్యూస్....**

ప్రభుత్వ శిఖం భూములు, వెట్ ల్యాండ్లు బహుళ జాతి నిర్మాణాలతో ఆక్రమణలకు గురవుతున్నాయి. పెద్దల అండదండలు ఒకవైపు అధికారుల అండదండలు మరోవైపు ఉండడంతో రియాల్టర్లు రెచ్చిపోతున్నారు. వివరాల్లోకి వెళితే... బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే సంఖ్య 71 రేండ్లకుంట శిఖం భూములు

మిగతా 8 లో..



## అవుసుల కుంట కట్ట రాత్రికి రాత్రి మాయం

**తూప్రాన్: మేజర్ న్యూస్**

కుంట కట్టనే తువేసి రోడ్లు ప్రైవేట్ వెంచర్రకు విలువైన స్థలాలను వెంచర్ చేసిన వ్యక్తులకు అప్పగిస్తున్న అధికారులు ...అధికారులూ ఏం చేస్తున్నారో..! - తూప్రాన్ లో అక్రమార్కుల బరితెగింపు - ప్లాట్లకు రోడ్డు కోసం కట్టను చెర బట్టారు. డివిజన్ స్థాయి

మిగతా 8 లో..

# వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి..!

- రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంఎన్ఆర్ ఆసుపత్రికి..
- చికిత్స పొందుతూ మృతి..
- మృతుడు 20 ఏండ్లుగా ఎంఎన్ఆర్ సంస్థలోనే ఉద్యోగి..
- సరైన చికిత్స అందించక ప్రాణాలు తీశారని బాధిత బంధువుల ఆరోపణ..
- న్యాయం చేసే వరకు మృతదేహాన్ని తరలించమంటూ ఆందోళన..
- ఆసుపత్రి చుట్టూ భారీ పోలీస్ భద్రత..

**సంగారెడ్డి న్యూస్ న్యూస్....**

ఏంఎన్ఆర్ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలయ్యింది. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స కోసం తాను పనిచేస్తున్న ఎంఎన్ఆర్ ఆసుపత్రిలోనే చేరి ప్రాణాలు



మిగతా 2 లో..

### ప్రతి మహిళకు...

# ఇందిరమ్మ చీరలు

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి....**

ప్రతి ఒక్క మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆదివారం సాయంత్రం సంగుపేట వద్దగల లక్ష్మీదేవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై .




మిగతా 8 లో..

# మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

రేగోడు మేజర్ న్యూస్



: మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు అని స్థానిక ఎస్సై పోచయ్య హెచ్చరించారు. ఆదివారం స్థానిక రేగోడు ఎస్సై మాట్లాడుతూ మోటార్ వేకిల్ యాక్ట్ 1988 యాక్ట్ ప్రకారం18 సంవత్సరాలు నిండని వారికి టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలు ఇస్తే వాహన యజమానులు, మైనర్ల తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మైనర్ల డ్రైవింగ్ వల్ల వాళ్ల ప్రాణాలతో పాటు ఎదురుగా వచ్చే వాళ్ల ప్రాణాలకు కూడా ముప్పు ఉంటుందని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై రూ:25 వెయ్యిల జరిమానా విధించడంతో పాటు వాహనం రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం ప్రతి ఒక్క వాహనదారుడు తగు ధ్రువ పాత్రలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్- ఫోర్ వీలర్ వాహనదారుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని స్థానిక ఎస్సై పోచయ్య పేర్కొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి..!

(మొదటి పేజీ తరువాయి..)

కోల్పోయాడు ఒక ఉద్యోగి. డాక్టర్లు సరైన సమయంలో వైద్యం అందించడంలో నిర్లక్ష్యం మూలంగానే ప్రాణాలు పోయాయని ఆరోపిస్తూ బాధిత బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన దిగారు.బాధిత బంధువులు వెల్లడించిన వివరాల ప్రకారం నర్సాపూర్ పట్టణానికి చెందిన కాశెట్టి సంతోష్ కుమార్ (44) గత 20 ఏండ్లుగా ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఈ నెల 20 గురువారం సాయంత్రం తన విధులు నిర్వహించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా ఇస్మాయిల్ ఖాన్ పేట దాటిన తర్వాత హత్నూర పోలీస్ స్టేషన్ లిమిట్ లో సంతోష్ బైక్ ను దౌల్తాబాద్ వైపు నుంచి మద్యం మత్తులో అతివేగంగా బైక్ నడుపుతూ ఎదురుగా వచ్చి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో సంతోష్ నుదుటి పైన గాయాలు కాగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స తీసుకుని తాను విధులు నిర్వర్తిస్తున్న ఎం ఎన్ ఆర్ ఆసుపత్రిలో చేరాడు. అయితే అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం ప్రాణాలు వదిలాడు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో సరైన చికిత్స అందకపోవడంతోనే స్వల్ప గాయాలతో ఆసుపత్రిలో చేరినా సంతోష్ మరణించాడని బాధిత బంధువులు, మిత్రులు ఎం ఎన్ ఆర్ ఆస్పత్రి ముందు ఆందోళన చేశారు. మృతుడు సంతోష్ తో పాటు ఆయన భార్య సంగీత సైతం ఎంఎన్ఆర్ సంస్థలో పదేండ్ల పాటు ఉద్యోగం చేసిందని బాధిత కుటుంబాన్ని యాజమాన్యం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తాను పనిచేస్తున్న ఆసుపత్రిలో తనకు సరైన వైద్యం అందిస్తారని నమ్మి వస్తే వైద్యులు సకాలంలో సరైన వైద్యం అందించక నిండు ప్రాణాలను బలికొందని ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసే వరకు మృతదేహాన్ని తరలించేది లేదని భీష్మించుకుకూర్చున్నారు. రాత్రి నుంచి బాధిత బంధువులు న్యాయం నిరసన తెలుపుతున్న ఎంఎన్ఆర్ యాజమాన్యం స్పందించడం లేదని తెలుస్తుంది. తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకొని బలవంతంగా మృతదేహాన్ని తరలించాలని ఆదేశాలు ఇస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు.యాజమాన్యం శనివారం రాత్రి స్పందించి ఆదివారం ఉదయం మాట్లాడిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఆదివారం ఉదయాన్నే భారీగా పోలీసులను మోహరించారని బాధ్యత కుటుంబ సభ్యులు వాపోతున్నారు.ఆసుపత్రి నిర్లక్ష్యం వల్లే సంతోష్ ప్రాణాలు కోల్పోయాడని ఈ విషయంలో రాజకీయ పార్టీల నేతలు, అధికారులు కలగజేసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. అయితే ఎమ్మెల్యేర్లు భారీగా మోహరించిన పోలీసులు మీడియాను లోపలికి వెళ్లకుండా ఆంక్షలు విధిస్తున్నారు.

## ఘనంగా పుట్టపర్తి సత్యసాయి బాబా జయంతి వేడుకలు..

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం పుట్టపర్తి భగవాన్ సత్య సాయిబాబా 99వ జయంతి వేడుకలను గ్రామాల పెద్దల సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘననివాళులు అర్పించారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా ట్రస్ట్ ఏర్పాటుచేసి ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి గుండె చికిత్స కొరకు ఎంతోమందికి ఉచిత ఆపరేషన్ లు చేయించిన ఆపద్బాంధవుడుగా నిలిచిన మానవ రూపంలో ఉన్న భగవంతుడు సత్య సాయిబాబా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, వీర మల్లు అంజయ్య, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, నాయిని లక్ష్మణ్, బండారి ప్రశాంత్, రాము, పంపరి శివకుమార్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మహిళలకు సంక్షేమ అభివృద్ధి..

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం ఇందిరా మహిళా శక్తి గ్రూప్ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళా సోదరీమణులకు పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, 500 సబ్సిడీ గ్యాస్, రైతు భరోసా,రైతు 2 లక్షల రుణమాఫీ, లాంటి పథకాలను అమలు చేసి అభివృద్ధి పథంలో దూసుకెలుతుందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దోచుకోవడం దాచుకోవడమే పని పెట్టుకున్నారని ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు , డిపిఎం వెంకటేష్,ఏపీఎం అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొమ్మట బాబు, దేమే యాదగిరి, దేశెట్టిసిద్ద రాములు,పంజా మహేందర్, లక్ష్మా గౌడ్,మెట్టు వెంకట్, లక్ష్మణ్ గౌడ్,నాగరాజు, అంజిరెడ్డి, ఆంజనేయులు, శ్రీశైలం,సీసీలు వెంకట రాజ్యం,అమృత,రవీందర్, బొమ్మేన మల్లేశం,బన్నీ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవ సమితి నూతన కార్యవర్గం ఎన్నిక..

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రంజిత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా నవీన్ రెడ్డి, కోశాధికారిగా యాదగౌడ్,ముఖ్య సలహాదారుగా పంజా విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి శెట్టి రవీందర్, తో పాటు సంయుక్త కార్యదర్శులు కార్యనిర్వాహకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కంకణ బద్ధులమవుతామని తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడులను వెంటనే ఉపసంహరించాలి

సిద్దిపేట్ మేజర్ న్యూస్



కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న కార్మిక హక్కుల హరించే నాలుగు రెబల్ కోడులను వెంటనే ఉపసంహరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నరసయ్య డిమాండ్ చేశారు ఆదివారం మండల పరిధిలోని వెలికట్ట చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా బాల్ నరసింహ మాట్లాడుతూ కార్మిక నిబంధనలు సంక్షేమాన్ని తుంగలో తొక్కి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోర్టులను కేంద్ర ప్రభుత్వము తెచ్చి మోసం చేస్తుందని వారు ఉన్నారు ఆత్మ నిర్భార్వేరుతో బిజెపి ప్రభుత్వం పూర్తిగా చర్యలు చేస్తుందని వారు లేబర్ కొడుకు వ్యతిరేకంగా 20 20 సంవత్సరం నుండి 2025 జూలై 9 వరకు ఐదు సంవత్సరాల సమ్మెలలో ఉద్యమాలతో పోరాడి కార్మిక నిరసనలను తీసుకొని నవంబర్ 13న ఢిల్లీలో జరిగిన కార్మిక సంఘాల కోడిని నిరుపేయాలని డిమాండ్ చేసిందన్నారు ఇలాంటి కోడవల్ల కార్మికుల సంఘాల పెట్టుకునే వేతనాలు అడిగే ఉద్యమాలు హక్కును కోల్పోతుందని వారు పేర్కొన్నారు లేబర్ కోడులకు వ్యతిరేకంగా కార్మికులు సమరసిల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటి ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొమురయ్య ప్రభాకర్ కనక చారి రవీంద్ర చారి రాజు కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## సత్య సాయి బాబా 100 జయంతి వేడుకలు



తూప్రాన్ మేజర్ న్యూస్

సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా తూప్రాన్ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఆదివారం సత్యసాయి చిత్రపటం వద్ద పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, సత్యసాయి సేవ సమితి సేవలను కొనియాడారు ఆయన చేసిన ప్రేమ, అహింస, సత్యం, నేటి తరానికి ఆదర్శమైనరు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి, నర్సింలు, నరసింహారెడ్డి, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## చీరల పంపిణీ:



కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామాలలో చీరల పంపిణీ నిర్వహించారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా తెలంగాణలో ఉన్న అన్ని వర్గాల మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. అందులో భాగంగా కొల్చారం మండలంలో అప్పాజీపల్లి పంచాయతీల పరిధిలో చీరలు పంపిణీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్(గజిని) పహడ్ పాషా నాయిని నాగరాజు గౌడ్ అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయికోడ్ లో రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ శివారులోని గల రాధాకృష్ణ మెమోరియల్ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ఆదివారం నాడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ సెట్కార్ పాఠశాల కరస్పాండెంట్ కె పాండు ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ ఇంత అందమైన రాధాకృష్ణ మెమోరియల్ నూతన భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగానికి పెద్ద పీట వేసినట్లు చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని యజమాన్యానికి సూచించారు. మంత్రి దామోదర్ తో పాటు అతిథులకు కర్రస్పాండెంట్ పాండు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈయొక్క కార్యక్రమంలో బిల్డింగ్ యజమానులు ఉమాకాంత్ పాటిల్, శ్రీకాంత్ పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వైస్ చైర్మన్ వినయ్ కుమార్,తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, వీరభద్ర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి,సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్,మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజు పాటిల్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్,ఆత్మ కమిటీ డైరెక్టర్ ఒగ్గు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు నల్లోల ఆగమయ్య, పండరి, నాయకులు ప్రవీణ్ కుమార్, బాసిత్ పటేల్, మహంకాళి, ఎం శివకుమార్, కాజా పటేల్ ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాఠశాల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు



# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కుమ్మరి గొల్ల శివరాజ్ (మాజీ సొసైటీ డైరెక్టర్) వారి కూతురు వివాహ వేడుకకు సంగారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు చింతా ప్రభాకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేడుకల్లో పాలుపంచుకోవడం గౌరవంగా భావిస్తున్నాను" అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విట్టల్, జడ్పీటీసీ పాండురంగం, కృష్ణమూర్తి, కొత్తకాపు శ్రీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి, కృష్ణ, అరుణ్ కుమార్, ప్రశాంత్, మాజీ ఉపసర్పంచ్ బొడ్డు జలంధర్, ఉమ్మనుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కమ్యూనిటీ భవనానికి భూమి పూజ

## టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**కొండాపూర్, మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని సైదాపూర్ తండాలో ఎస్టీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు ఆదివారం టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను ప్రజలు, పార్టీ నాయకులు ఘనంగా స్వాగతించారు. నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ "గ్రామీణ వర్గాల అభివృద్ధి మా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యం. ప్రత్యేకంగా ఎస్టీ, ఎస్సీ, బీసీ వర్గాల పురోగతికి కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు, త్రాగునీరు, విద్య వంటి రంగాలలో భారీగా నిధులు కేటాయిస్తున్నాం. సైదాపూర్ తండా ప్రజలకు ఈ భవనం సామాజిక, సాంస్కృతిక కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా ఉపయోగపడుతుంది. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు కట్టుబడి ఉంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఆరుణ వంశీధర్ గౌడ్, హాజీ పటేల్, మంగళారం ప్రవీణ్ కుమార్, తలారి రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్, సునీల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, రఘురాం రెడ్డి, గ్రామస్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తప్పిపోయిన బాలుడు...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

**నాలుగు గంటల్లోనే కుటుంబానికి చేరువ...**
**నాలుగు గంటల్లోనే బాలుడిని ట్రేస్ చేసిన పోలీసులు...**
**మిస్సింగ్ కేసులో మెరుపు స్పందన...**



అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వేద్రి టౌన్షిప్ హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో (12) ఏళ్ల బాలుడు ఆదివారం అదృష్టమయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సిఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో బాలుడు ఇంటిదగ్గర ఆడుకుంటూ అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు అని అన్నారు. సంజీవరెడ్డి ఎంక్లేవ్ ప్లాట్ నెంబర్ 203 లో నివాసముంటున్న కుటుంబం,తప్పిపోయిన బాలునికి మాటలు రావు అని తెలపడం జరిగింది. ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి శోధన ప్రారంభించాం, అని అన్నారు. పరిసరాల సిసి కెమెరా ఫుటేజ్ ను నాలుగు గంటల్లోనే పరిశీలించి బాలుడి కదలికలను గుర్తించాం అని అన్నారు. బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగించడంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వెంకటేశ్వర దేవాలయంలో చింతా సాయినాథ్ ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**



సదాశివపేట మండలం కంబాలపల్లి గ్రామంలోని అతి పురాతగాణమైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ కుటుంబ సభ్యులతో సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు...ఆలయ అర్చకుల మంత్రోచ్చారణ మధ్య ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు...ప్రాంత ప్రజల అభ్యున్నతితో పాటు నియోజకవర్గ శాంతి, శ్రేయస్సు కోసం చింత సాయినాథ్ ప్రత్యేకంగా ప్రార్థించారు...ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు...సాయినాథ్ ని గ్రామ BRS పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు... కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులుపెద్దగొల్ల ఆంజనేయులు, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీహరి ,గ్రామ శాఖ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, వంగపల్లి మల్లేశం, చీమల దరి సుభాష్, గొల్ల కృష్ణ, బుజంగం శ్రీశైలం అరవింద్, రవి జగదీష్ పంతులు తదితరులు ఉన్నారు

# ప్రజల ఆరోగ్య రక్షణకు ఉచిత వైద్య శిబిరాలు సందేశం...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

నిరుపేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం,అభినందనీయమని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని భరత్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఆనందదాయకం అని ఆయన పేర్కొన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉచితంగా చికిత్స అందించడం సేవాస్ఫూర్తికి నిదర్శనం అని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ఇలాంటి శిబిరాలు నిరంతరం కొనసాగాలి అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, గోపాల్,రాములు ,కాలనీవాసులు వైద్యులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి డీసీసీ అధినేత ఎవరు?

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదమిఎవరికి దక్కనుందన్న దానిపై జిల్లా వ్యాప్తంగా రాజకీయ వేడి రగులుతోంది. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ కీలక నియామకంపై ఇప్పుడు ఢిల్లీ సీరియస్‌గా దృష్టి పెట్టడంతో కాంగ్రెస్ వర్గాల్లో ఎగ్జైట్‌మెంట్, ఆందోళన, లాబీయింగ్

నడుస్తుందా. జిల్లా డీసీసీ నియామకానికి సంబంధించి ఢిల్లీ కాంగ్రెస్ హైకమాండ్ "సంఘటన్ శ్రీజన్" బృందాన్ని నేరుగా సంగారెడ్డికి పంపింది. ఏఐసీసీ అబ్జర్వర్ జరిత నేతృత్వంలో బృందం జిల్లాకు చేరుకుని, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించడం ద్వారా ఈ పోటీకి నూతన మలుపు ఇచ్చింది. సంగారెడ్డిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న అబ్జర్వర్ జరిత స్పష్టంగా అన్నారు"డీసీసీ అధ్యక్ష ఎంపికలో ఒక్క కార్యకర్త గొంతుక కూడా మిస్సవ్వదు. పార్టీ కార్యకర్తలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సేకరించి, పూర్తి వివరాలతో ఏఐసీసీకి నివేదిక అందజేస్తాం"ని జరిగిన సమావేశంలో అన్నారు. ఈ ప్రకటనతో జిల్లా రాజకీయాల్లో ఉత్కంఠ కొత్తస్థాయికి చేరింది.

జగ్గారెడ్డి వర్సెస్ దామోదర్ జిల్లాలో హాట్ టాక్

డీసీసీ అధ్యక్ష పదవిపై జగ్గారెడ్డి మరియు దామోదర్ మధ్య పోరు కాస్తా హైలైట్ అయ్యింది. ఇద్దరి మధ్య ఉండే అనుకూలప్రతికూల సమీకరణలు, కార్యకర్తల నిలువు మద్దతు, గ్రామీణ%–%పట్టణ బలయిఅల్ ఫ్యాక్టర్స్ ఇప్పుడు ఢిల్లీ దృష్టిలో కీలక పాత్ర పోషించనున్నాయి.

ఎవరి వైపు తీర్పు వాలుతుంది?

జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వర్గాలు అన్నీ ఒకే ప్రశ్నపై ఫోకస్ అయ్యాయి:"డీసీసీ అధినేత కుర్చీపై ఎవరి పేరు ముద్ర పడుతుంది?"

డీసీసీ ఎంపిక పూర్తైన వెంటనే మండల, బ్లాక్, పి.ఏ.సి కమిటీల పునర్వ్యవస్థీకరణ జరగనున్న నేపథ్యంలో, జిల్లా కాంగ్రెస్‌లో ఈ నిర్ణయం భవిష్యత్ శక్తి సామర్థ్యాన్ని నిర్ణయించే స్థాయిలో కీలకమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

జిల్లాలో కౌంట్‌డౌన్ ప్రారంభం

ఏఐసీసీ తుది నిర్ణయం వచ్చే వరకూ సంగారెడ్డి కాంగ్రెస్ శ్రేణుల్లో ఖైదీ సినిమా క్లైమాక్స్‌లా టెన్షన్! జగ్గారెడ్డికి అధిక మద్దతా? దామోదర్‌కు ఢిల్లీ ఆశీర్వాదమా? లేదా కొత్త ఫేస్‌కు అవకాశం? సంగారెడ్డి డీసీసీ అధ్యక్ష పదమిజిల్లాలో రాజకీయ శక్తి సమీకరణాల్ని మళ్లీ రీడిఫైన్ చేయబోతోందా..

# తల్లిదండ్రులు మైనర్లకు నడపడానికి వాహనాలు ఇవ్వకూడదు బి ఎస్సై చైతన్య కిరణ్



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇటీవల మైనర్ల చేత మోటార్ సైకిళ్లు, కార్లు నడపడం పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులకు రాయికోడ్ పోలీసులు కఠిన హెచ్చరిక జారీ చేశారు. మోటార్ వెహికిల్స్ యాక్ట్ 1988 ప్రకారం, 18 సంవత్సరాలు నిండని వ్యక్తి వాహనం నడపడం నేరం. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి. స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాయికోడ్ తెలిపారు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. మైనర్లు డ్రైవింగ్‌కు తగిన వయస్సు, అనుభవం, లైసెన్స్ లేకపోవడం వల్ల వారు తమ ప్రాణాలతోపాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారు. మైనర్ డ్రైవింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు అని తెలిపారు వాహనం ఇచ్చిన తల్లిదండ్రులు 25,000 వరకు జరిమానా, వాహనం రిజిస్ట్రేషన్ సస్పెన్షన్, అలాగే చట్టపరమైన చర్యలకు గురవుతారు. పోలీసులు తల్లిదండ్రులను కోరారు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదనిహెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలనిచట్టాన్ని ఉల్లంఘించే చర్యలను ప్రోత్సహించకూడదనిప్రజల భద్రత కోసం పోలీసులు కఠినంగా నిఘా పెట్టి ప్రత్యేక డ్రైవింగ్ చెక్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీసులు హితవు పలికారు.

# ఆటలతో ఆరోగ్యం... అలవాట్లతో క్రమశిక్షణ...

## రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి...





**గుమ్మడిదల మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండల పరిధిలోని భానూరులో ఆర్కే క్లబ్ నిర్వహించిన ఓపెన్ టు హాల్ అండర్ 14 బాలికల క్రీడా విభాగంలో గుమ్మడిదల మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన స్పార్టెన్స్ టీం మొదటి బహుమతి గెలుచుకుంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఆటలలో పాల్గొన్న ప్రతి విద్యార్థి నిజమైన విజేత అని ఆయన పేర్కొన్నారు. క్రీడలు పిల్లల ఆరోగ్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. విద్యతో పాటు ఆటలకు ప్రాధాన్యమిచ్చే పాఠశాలలే భవిష్యత్తుకు బలమని ఆయన అభినందించారు. నెగ్గడం ఓడిపోవడం క్రీడల భాగం కానీ క్రమశిక్షణ మాత్రం శాశ్వతం అని చెప్పారు. ప్రతి విద్యార్థి రోజు కనీసం ఒక గంట శారీరక వ్యాయామం లేదా ఆటోలో పాల్గొనాలని ఆయన సూచించారు. బహుమతులు గెలిచిన విద్యార్థులను స్లాసిస్తూ భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఆశ భావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిని నింపే కోచ్ సంపత్ ను కూడా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సదానంద రెడ్డి, కొత్తపల్లి మల్లేష్ గౌడ్, విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటీకి శుభాకాంక్షలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ ప్రెస్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రైవేట్ ఫర్టిలైజర్స్ షాప్స్ అధ్యక్షులు, సైదాపూర్ మాజీ సర్పంచ్ రామా గౌడ్, హరిదాస్ పూర్ మాజీ సర్పంచ్ షఫీ, టీఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు ఎర్రోళ్ల రవి నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మీడియా ప్రజల గొంతుక. సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజ అభివృద్ధికి దారి చూపుతుంది. జర్నలిస్టులు నిబద్ధతతో పని చేస్తే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది" అని అభిప్రాయపడ్డారు.

# ఆపదలో ఉన్న తోటి మిత్రునికి ఆర్థిక సాయం అందజేసిన మిత్రులు



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

చిన్నప్పుడు చదువుకున్న స్నేహితులు తమ స్నేహితునికి ఆపద వచ్చింది అని తెలియగానే అందరూ కలిసి వెళ్లి స్నేహితునికి బాసటగా నిలిచి ధైర్యం చెప్పి ఆర్థిక సాయం చేసిన సంఘటన కూకట్ మండలంలోని పోచారం గ్రామంలో జరిగింది వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాలలో2001-2002 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు అందరూ కలిసి విద్యనభ్యసించినారు అందులో ఒక స్నేహితుడు అయినా మల్లేశం పోచారం గ్రామస్తుడు ఇతనికి కొన్ని సంవత్సరాల క్రితం పద్మ అనే అమ్మాయి తో వివాహం జరిగింది వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు నెల రోజుల క్రితం సొంత ఇంటి పైనుంచి ఒక్కసారిగా కాలుజారి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి అంతేకాకుండా ఒక చెయ్యి కూడా పనిచేయడం లేదు కనీసం నడవడానికి కూడా రాని పరిస్థితి ఉంది ఈ విషయాన్ని తెలుసుకున్న చిన్నప్పటి స్నేహితులు ఒకే తరగతిలో చదువుకున్న వారు అందరూ కలిసి తమకు తోచిన సహకారాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు రూ ,26500 నగదు మరియు ఒక నెలకు సరిపడా నిత్యావసరాల సరుకులను మల్లేశం కుటుంబ సభ్యులకు అందజేశారు చిన్నప్పటి స్నేహితుని కుటుంబం ఆపదలో ఉన్నదని తెలుసుకొని మానవత్వం తో అందరూ కలిసి ఆదుకోవడాని చూసి గ్రామస్తులందరూ అభినందించారు ఆపదలో కుటుంబానికి ఆదుకొని ఆర్థిక సాయం చేసిన మంచి మల్లేశం చిన్ననాటి స్నేహితులకు కుటుంబ సభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# కవి సమ్మేళనంలో కవి మొగిలి మాలకు సన్మానం

**జిన్నారం మేజర్**



ని శారద కల్చరల్ లైవ్ స్టూడియోలో ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనంలో కొడకంచి జిల్లా ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కవి మొగిలి మాల పాల్గొన్నారు. మహనీయులైన పుట్టపర్తి సాయిబాబా, జవహర్లాల్ నెహ్రూ, దాశరథి, అబ్దుల్ కలాం, అందెశ్రీలను స్మరించుకుంటూ నిర్వహించిన కవి సమ్మేళనంలో మొగిలి మాల లోక కవి అందెశ్రీపై కవిత గానం ఆహుతులను ఆకట్టుకుంది. అద్భుత కవితా గానం చేసిన కవి మొగిలి మాలను విశిష్ట అతిథులు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కవి సమ్మేళనంలో పాల్గొని సన్మానం పొందడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నిర్వాహకులు, కవులు, పాల్గొన్నారు.

# కొండాపూర్ ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పట్నం రాజు ..



## నిర్మల జగ్గారెడ్డి అభినందనలు

**కొండాపూర్**

కొండాపూర్ మండల పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ నూతన మండల కమిటీని ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పట్నం రాజును




అధ్యక్షుడిగా ప్రకటించారు. గౌరవాధ్యక్షులుగా మన్సూర్,వర్కింగ్ ప్రెసిడెంట్ డి. అనంతయ్య, ఉపాధ్యక్షుడిగా హెచ్. శేఖర్, జనరల్ సెక్రటరీగా వి.అనిల్, సహాయ కార్యదర్శులుగా ఎస్. రాజు, పి. శ్యాంప్రసాద్, కోశాధికారిగా జే. భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు, ప్రవీణ్, బాల్రాజ్, రత్నం, అశోక్, సమియోద్దీన్ ఎంపికయ్యారు.నూతన కమిటీని \TGICC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..“ప్రజాస్వామ్యంలో మీడియా అత్యంత శక్తివంతమైన ఆయుధం. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం. జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకుంటున్న పథకాలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. కొత్త కమిటీ ప్రజా సమస్యలను నిజాయితీతో వెలుగులోకి తేవాలి” అని అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సిడిసీ చైర్మన్ రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మాజీ ఎంపీటీసీ కిషన్మాణిక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మాజీ ఎంపీటీసీ కిషన్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, సిపిఎం కార్యదర్శి రాజయ్య, యూత్ అధ్యక్షుడు అశోక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, వినయ్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎన్రిచ్ క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేసిన అధికారులు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఎన్రిచ్ క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారడంతో మున్సిపల్ యంత్రాంగం శుభ్రత ఆశ్చర్యలకు దిగింది. క్రీడా ప్రాంగణంలో కమిషనర్ బి.కిషన్ ఆదేశాల మేరకు... మున్సిపల్ కార్మికులు ముళ్లపదలు, చెత్తా చెదారం తొలగించారు. యువత ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన పరికరాలు నిర్వహణ లోపంతో శిధిలావస్థకు చేరాయి. ప్రాంగణంలో ముళ్లపొదలు పెరగడంతో ఆటలు ఆడేందుకు ఎవరు ముందుకు రాకపోవడం తోపాటు నిరుపయోగంగా ఉండడంతో కబ్జాలకు గురికాకుండా ఈ విధమైన చర్యలను చేపట్టారు. ఎంతో ఖర్చు చేసి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు, పార్కులు అన్యాక్రాంతానికి గురికాకుండా వాడుకలోకి తీసుకురావాలని క్రీడాకారులు, స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆర్థిక సాయం



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**

అధిక వర్షాలతో పత్తి పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు(కౌలుదారు) సదాశివపేట పట్టణానికి చెందిన తడకమళ్ళ కార్తీక్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో వెంకటపూర్ గ్రామానికి చెందిన పలువురి రైతులకు సన్మానించి,తోచిన ఆర్థిక సహాయాన్ని చేసి వారికి మనో ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ యువ నాయకుడు కోడూరు శరత్ చంద్ర హాజరై మాట్లాడారు.అధిక వర్షాలతో పత్తి పంట నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ప్రోత్సహించేందుకు,వారిలో మనో స్థైర్యాన్ని నింపేందుకు యువకుడు కార్తీక్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు.దివంగత తన తల్లి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమనేది తన సంకల్పమని చెప్పారు.ఈ సందర్భంగా కార్తీక్ తీసుకున్న చొరవను ప్రశంసించారు.ఈ చొరవ సమాజంలో ఉన్న ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు.కార్తీక్ సమాజానికి నిజమైన ప్రేరణ అని అభివర్ణించారు.రైతుల పట్ల తన కున్న ప్రేమను చాటుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ నాయకులు భరత్, సందీప్, సంగమేశ్వర్, సాయి సందీప్, తదితరులు పాల్గొన్నారు

# పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జిన్నారం మేజర్**

రేవంత్ రెడ్డి సర్కార్ పట్టణ అభివృద్ధికి గణనీయమైన కృషి చేస్తోందని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మల్లన్నబస్తీ'లో అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మించిన సిసి రోడ్లను పార్టీ నాయకులతో కలిసి వి.చంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ కృషి చేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధిలో దూసుకెళ్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్స్ శీను, ఈశ్వర్, స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, ధన్ రాజ్, యువజన నాయకుడు నవీన్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిది**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్రంలో బోయిని మాధవి రాములు మరియు నిజాంపేట్ మండల పరిధిలోని మునిగే పల్లి గ్రామంలో పెద్ద గొల్ల శారద సాయిలు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో ఆదివారం పాల్గొని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన బహు పేదలందరికీ ఐదు లక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖే నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూములు ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు ఇప్పుడు మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఐదు లక్షల రూపాయలు మాత్రమే కాకుండా తక్కువ ధరకే నాణ్యమైన ఇసుకను కూడా ప్రభుత్వం అందిస్తుందని అందరూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు ప్రభుత్వాధికారులు మరియు హౌసింగ్ అధికారులు ఎంపీడీవో సంగ్రామ్ మాజీ ఎంపిటిసి లింగారెడ్డి మాజీ ఉపసర్పంచ్ జింకల వెంకటేశం రాధా కిషన్ గ్రామ పెద్దలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

**పటాన్ చెరు మేజర్ న్యూస్**



నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి దేవాలయాల భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సత్యసాయి జ్ఞాపకాలతో శాంతినగర్ పులకింత...

## జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం..

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో గల సత్యసాయి బాబా దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాయిబాబా జయంతి సేవా కార్యక్రమాలతో భక్తుల సందడి, సాయి తత్వం మోగిన వేళ జయంతి సంబరాలతో శాంతినగర్ కాలనీ పరావశం పొందింది. జగద్గురు సత్యసాయి జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. పట్టణవాసులు కార్యక్రమంలో పాల్గొని పుట్టపర్తి సాయి సేవా కార్యక్రమాలు పొందినారు.



# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## సైన్స్ ల్యాబ్ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి





**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అలాగే కుమ్మరి లావణ్య శివశంకర్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన బహు పేదలందరికీ ఐదు లక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూములు ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు ఇప్పుడు మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు ఐదు లక్షల రూపాయలు మాత్రమే కాకుండా తక్కువ ధరకే నాణ్యమైన ఇసుకను కూడా ప్రభుత్వం అందిస్తుందని అందరూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు అలాగే బాచేపల్లి గ్రామంలో పీఎం శ్రీ ద్వారా 21 లక్షల రూపాయలతో మంజూరైన సైన్స్ ల్యాబ్ నూతన భవనానికి శంకుస్థాపన(భూమి పూజ) కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు మరియు హౌసింగ్ అధికారులు ఎంపీడీవో సంగ్రామ్ పంచాయతీ సెక్రెటరీ రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ నాయకులు ప్రవీణ్ గౌడ్, సుదర్శన్ సంగయ్య యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ నరసింహులు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీను నాయక్ తాజా మాజీ ఎంపిటిసి కృష్ణ మాజీ ఎంపీపీ మల్లేశం బాభ్యనాయక్ రవి గ్రామ పెద్దలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారూ

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇంద్ర శక్తిచీరలు

**బీసీసీబీ చైర్మన్ దేవేందర్ రెడ్డి**

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసంచేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం డిసిసి బిచైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మహిళలకు చీరలు పంపిణీ చేశారు మండల పరిధిలోని మర్పడగా అంకిరెడ్డిపల్లి బందారం దుద్దెడ వెలికట్ట తదితర గ్రామాలలో చీరలు పంపిణీ చేశారుసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళ శక్తి చీరలను పంపిణీ చేస్తున్నారని ఆయన అన్నారు 11 సంవత్సరాలుగా దేశ ప్రధానిగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను భూములను పంచడంతోపాటు అనేక సంస్కరణలు చేపట్టిన ఉక్కుమహిళ మాజీ ప్రధాని భారతరత్న అవార్డు పొందిన ఘనత ఆమెకు దక్కిందని అన్నారు నేడు రాష్ట్ర ప్రభుత్వము ఇందిరా గాంధీ పేరుపైన ప్రతి మహిళల లకు చీరలు పంపిణీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు దేశ రాష్ట్ర లు అభివృద్ధి చెందాలంటే సామాన్య పేద ప్రజలు అభివృద్ధిలో ముందుండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా సత్య సాయి శత జయంతి ఉత్సవాలు







**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలు కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆదివారం నందకిషోర్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ వేదానంద సరస్వతి స్వామి,హిమాలయ యోగి,లోర్నర్ బాలాజీ హిమాలయ,అచలావల పీఠాధిపతి మాతాజీ కుంట బాలమాంబ,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఎమ్మెల్సీ అంజిరెడ్డి వంటేరు ప్రతాప్ రెడ్డి బైరి శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అనేస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆయన శత జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందదాయకం ప్రపంచానికి ఆధ్యాత్మికతను సేవా భావాన్ని పెంపొందించి సమాజ సేవ ఆధ్యాత్మిక మేలుకొలుపు కోసం ఆయన తలపెట్టిన కార్యక్రమాలు తరతరాలకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. ఆయన మన మధ్య వ్యక్తిగతంగా లేకపోవచ్చు కానీ ఆయన స్ఫూర్తి మనందరికీ మార్గ నిర్దేశం చేస్తుంటుందని అన్నారు. అంతకముందు స్వామివారికి అభిషేకం పారాయణం ప్రవచనాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థుల చేత భరతనాట్యాలు కూచిపూడి నృత్యాలు కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అన్నదాన కార్యక్రమాలు మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుకునూరు పల్లి వివిధ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు సత్యసాయి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ హయాంలోనే ఆలయాలు అభివృద్ధి చెందుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప గుడిని ఆయన టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం, గ్రామ మాజీ సర్పంచ్ సదాశివ రెడ్డి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామంలో బీరప్ప గుడి నిర్మాణ పనులు ప్రారంభం కాగా, రూ.5 లక్షలు నిధులతో గుడి నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. గుడి నిర్మాణానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నాయి నరసింహారెడ్డి, మండల శాఖ నాయకులు గుర్రం అంజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మంద పాండు, జిల్లా ఫిషరీస్ జనరల్ సెక్రటరీ సురేష్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మంద వనజ పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ.....

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**



మద్దూర్ మండలంలోని సలాకాపూర్ గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ వంగ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలను ఆదివారం డ్వాక్రా మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన చీరలను గ్రామపంచాయతీ ఆవరణలో డ్వాక్రా మహిళలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం డ్వాక్రా మహిళల కే కాకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు చీరలను పంపిణీ చేస్తే బాగుండేదని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిసి మహేందర్, డ్వాక్రా సి ఎ లు భాగ్య, పద్మ, గ్రామంలోని వివిధ డ్వాక్రా గ్రూపుల మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయండి...



**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

ఈ 27న గురువారం రోజున దుబ్బాక పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని బీసీ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రోజునా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 42/.శాతం రిజర్వేషన్ అమలు ధ్యేయంగా బీసీ లందరూ ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపు నిచ్చారు. మేమెంతో మాకంత అనే నినాదంతో బీసీలు అందరము ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈనెల 27 గురువారం రోజున దుబ్బాక పట్టణంలో నిర్వహించే బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు విద్యార్థి యువజన బీసీ కుల సంఘాల అధ్యక్షులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలనిఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల బీసీ నాయకులు మరియు జె ఏ సి బీసీ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు మచ్చ శ్రీనివాస్ పద్మశాలి పల్లె వంశీకృష్ణ గౌడ్ దోరగొల్ల శ్రీకాంత్ యాదవ్. సిద్దిపేట జిల్లా దిశా కమిటీ డైరెక్టర్ సుంకోజి ప్రవీణ్ పర్సా కృష్ణ ఐరేని సాయి గౌడ్ పల్లె రమేష్ గౌడ్ తుమ్మ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**



కొండపాక మండల కేంద్రానికి చెందిన చే భర్తీ ఆంజనేయులు విద్యుత్ షాక్ తో ఆదివారం తన వ్యవసాయ భావి వద్ద మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు మృతులు కుటుంబానికి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆంజనేయులు రోజు మాదిరిగా తన వ్యవసాయ భాగవతకు వెళ్లి విద్యుత్ మోటారు స్టార్ట్ చేస్తున్న క్రమంలో విద్యుత్ తీగ తగిలి షాక్ కుగురైనట్లు తెలిపారు రైతు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందగా ఇరుగుపొరుగువారు వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు ఉంటావు సంఘటన స్థలానికి చేరుకొని చూసేసరికి మృతి చెందినట్లు తెలిపారు వెంటనేపోలీసులకు తెలపడంతో వారు అక్కడికి వచ్చి పోస్టుమార్టం నిమిత్తంగజ్వేల్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు కుకునూరు పల్లి పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు

# రోడ్లకు నిధులివ్వకుంటే సచివాలయం ను ముట్టడిస్తాం...

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**



రెండేళ్లుగా పాలకవర్గం లేకపోవడంతో ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామపంచాయతీలను కన్నెత్తి చూడని కాంగ్రెస్ ప్రభుత్వం నేడు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇందిరమ్మ పేరిట చీరలు పంపిణీ చేస్తూ అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు.దుబ్బాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయని చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూజూబ్లీహిల్స్ ఎన్నికల్లో డబ్బులు బహుమతులు పంపిణీ చేసి ప్రజలను ప్రలోభపెట్టి విజయం సాధించారని గ్రామపంచాయతీ ఎన్నికల్లో సైతం ఇందిరమ్మ చీరల పేరిట రాజకీయాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ఆయాయంలో ప్రతి సంవత్సరం బతుకమ్మ సందర్భంగా ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు అందించారని నేడు రేవంత్ సర్కార్ రెండేళ్లుగా బతుకమ్మ చీరలు ఇవ్వకుండా ఎన్నికల సమయంలో పంపిణీ చేస్తున్నారన్నారు. కెసిఆర్ హయాంలో ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలు అందించగా నేడు కేవలం మహిళా సంఘాలకు మాత్రమే ఇవ్వడం సరికాదని ప్రతి మహిళకు అందించాలని ఆయన కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు దెబ్బ తినటంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. రోడ్ల మరమత్తులకు నిధులు మంజూరు చేయకుంటే నియోజకవర్గం లోని ప్రజలతో కలిసి సచివాలయం ను ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వం ను హెచ్చరించారు.ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేసిన ఇంచార్జి మంత్రి కి ఇక్కడి సమస్యలు పట్టవా సమస్యల పరిష్కారం కోసం ఎన్ని విజ్ఞప్తులు చేసినా బుట్టదాఖలు అవుతున్నాయాన్నారు.అలాగే వాన కాలంలో సకాలంలో యూరియా ఇవ్వకపోవడంతో పంటలు దెబ్బతిన్నాయని నేడు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో కూడా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు.గ్రామీణ ప్రజలను పట్టించుకునే వారు లేరని ఎన్నికల్లో 6గ్యారంటీలు,420 హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.



# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను అందజేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 11 సంవత్సరాలు దేశ ప్రధానిగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు భూములు పంచడంతోపాటు అనేక సంస్కరణలు చేపట్టిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ పేరుపైన తెలంగాణలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలను తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారే కానుక అందజేసినందుకు వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసి అక్బర్ సిఏ పాతూరు స్వప్న పంచాయతీ సెక్రెటరీ అమరేష్ కూడా వెళ్లి దేవస్థానం డైరెక్టర్ వేల్పుల యాదగిరి ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం యాదగిరి గోపరి లక్ష్మీ రమేష్ బొమ్మరపు సుకన్య ఎల్లం యాదవ్ కందుకూరి బాల్ రాజ్ గౌడ్ పొట్టేల పరుశురాలు ఫీల్డ్ అసిస్టెంట్ గోపర్ స్వామి పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిని సన్మానించిన ప్రభాస్

**కొండపాక మేజర్ న్యూస్.....**

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలుగా నూతనంగా నియమితులైన అంశ రెడ్డి ని కొండపాక మండలం యువజనకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మెరుగు ప్రభాస్ ఆదివారంసన్మానించారు అంక్ష రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు అధ్యక్షురాలు గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు



## ఆకృతి శ్రీ వాస్తు నిర్మాణాలకు

# పెద్దల అండదండ?






ఆకృతి నిర్మిస్తున్న స్థలం రేండ్లకుంటలో వస్తుందని చూపుతున్న సర్వే మ్యాప్

(మొదటి పేజీ తరువాయి..)

దర్జాగా కబ్జాలకు గురవుతున్న పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ భూముల్లో స్టిల్ ప్లస్ ఫైవ్ స్థాయిలో భారీగా నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంపై 26/05/2025 న స్థానిక నాయకులు, స్థానికులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా ఫిర్యాదులపై ఎటువంటి యాక్షన్ తీసుకోకుండా తూతూ మంత్రంగా అధికార యంత్రాంగం ముందుకెళ్లారు. దీనికి సంబంధించిన సర్వే రిపోర్టును తప్పుల తడకగా మార్చారు. తీరా ఈ వ్యవహారంలో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి ఉన్నాడని ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి ?. కాగా ప్రభుత్వ కూడా భూమి సర్వే సంఖ్య 44 లోని హుడా భూముల్లో 600 గజాలు 795 గజాల చొప్పున జీవో సంఖ్య 59 కింద అప్పటి రెవెన్యూ అధికారులు క్రమబద్ధీకరణ తంతును పూర్తి చేశారు. పేదలకు సంబంధించిన జీవోను శ్రీమంతులకు వరంగా మార్చి అధికార యంత్రాంగం చేతులు దులుపుకున్నారు.

కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ మల్లంపేట్, అదేవిధంగా బొల్లారం మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ఈ భూములకు మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉండడంతో వందల కోట్ల రియల్ మాఫియా వ్యాపారానికి తెర తీశారు. బొల్లారం మున్సిపాలిటీ సరిహద్దులో ఉన్న వెట్ ల్యాండ్ లకు సంబంధించిన సర్వే నంబర్లు 209/అ/ 1, 209/అ/అ/, 209/ఆ/1, 209/ఇ/1, 209/ఈ/1, లలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు. ఈ భూముల్లో రైతుల వ్యవసాయం పర్యావరణ అభివృద్ధికివెట్ ల్యాండ్లలో బహుళ జాతి నిర్మాణాలు..2017లో వెట్ ల్యాండ్ లకు సంబంధించి అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నియమాలను నోటిఫై చేసింది. వీటి ఆధారంగా వెట్ ల్యాండ్లలో ఎటువంటి నిర్మాణ అనుమతులు జరపరాదని పూర్తిగా వ్యవసాయం లేదా పర్యావరణ కార్యకలాపాలకు మాత్రమే ఈ భూములను వినియోగించాలని సూచించింది. కానీ రియాల్టర్లు విలువైన భూములను కాజేసేందుకు పక్కా ప్రణాళికతో టీఎస్ రేరా ద్వారా 1 స్టిల్5 అప్పర్ ఫ్లోర్ 22/12/2023 న అడ్డగోలు అనుమతులతో బహుళ జాతి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికే మునిసిపల్, తాసిల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ స్థాయిలో ఫిర్యాదులు వెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమర్నహం. ఈ భూములకు సంబంధించి హైడ్రాకు ఫిర్యాదులు కూడా వెళ్లి తనిఖీలు జరిపారు. రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల అధికారులు శిఖం భూముల కబ్జాపై సంయుక్తంగా సర్వే చేసిన వాటి రిపోర్టులు ఇప్పటివరకు బహిర్గతం చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందని స్థానికులు గుసగుసలాడుతున్నారు. ఈ వ్యవహారంలో స్వయంగా సీఎం సోదరుడు చక్రం తిప్పుతున్నాడని తెలుస్తోంది?

# అవుసుల కుంట కట్ట రాత్రికి రాత్రి మాయం

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు ఉండి ఏం చేయలేకపోతున్నారు – ఆగమవుతున్న అవుసుల కుంట రాజకీయ నాయకులకు అధికారులు భయపడి విలువైన స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి ఋ– తూప్రాన్ పట్టణంలో అంగన్వాడి సెంటర్ అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి ప్రభుత్వ స్థలాలలో నిర్మించినట్టయితే ప్రభుత్వ భూములను అధికారులు కాపాడి ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలి,తూప్రాన్ పట్టణంలోని 6 వార్డు లో రెవెన్యూ, డివిజన్ అధికారుల ప్రేక్షకపాత్ర ,మెతకవైఖరి వల్ల తూప్రాన్ పట్టణంలో విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. రియల్ వెంచర్ రోడ్లకోసం కుంట కట్టలను తవ్వేసి కట్టలను చెరిపేస్తున్నా ఇక్కడ పట్టించుకునే వారు కరువయ్యారు. అధికారపార్టీ నాయకుల అండ,ప్లాట్ల వ్యాపారుల విచ్చలవిడితనం వల్ల పురాతన కుంట కట్టలు మాయమవుతున్నాయి. తూప్రాన్ పట్టణంలో మెయిన్ రోడ్డు దగ్గర..ఆర్డీవో ఆఫీసుకు కూతవేటు దూరంలో ఉన్న అవుసుల కుంట స్థలాన్ని అన్ని వైపుల నుంచి కబ్జా చేసేశారు. ఇపుడు కుంట కట్టపై కన్నేశారు. యదేచ్ఛగా కట్టను తవ్వి ఆ మట్టితో కట్ట కింది భాగం ప్లాట్లలో రోడ్లేస్తున్నారు. పగటిపూటనే దర్జాగా కట్టను తవ్వి మట్టిని తీసుకు పోతుంటే ఇక్కడున్న రెవెన్యూ అధికారులు కండ్లు మూసుకొని మౌనం దాల్చారని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన అధికారులు కట్టను తవ్వేస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడంలేదు. అధికార పార్టీ నేతలకు భయపడి వారు ఏం చేసినా ఊరుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. అధికారులు అలాగే ప్రేక్షక పాత్ర వహిస్తే కుంట కట్ట నేల మట్టమై కట్ట స్థలంలో రోడ్డు ప్రత్యక్షమైంది, అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కుంట శిఖం భూమి కబ్జాలతో మాయమైంది. శిఖం స్థలాల్లో అక్రమ కట్టడాలు యదేచ్ఛగా జరుగుతుంటే ఇరిగేషన్ అధికారులు ఆపలేకపోతున్నారు. కట్ట కింది భాగంలో ఉన్న ప్లాట్లకు రోడ్డు కోసం కుంట కట్టను తవ్వేస్తుంటే చర్యలు తీసుకోవలసిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అధికారుల పాత్ర కూడా ఉందేమోనన్న అనుమానాలు కలుగుతున్నాయి. గతంలో ఇదే కట్టను తవ్వితే అప్పటి తహసిల్దార్ గట్టి చర్యలు చేపట్టారు. తవ్విన చోట మళ్లీ మట్టి పోయించి కట్టను కాపాడారు. ఇపుడున్న అధికారులు మాత్రం పోనీలే, కానీలే అనే దోరణిలో ఉన్నారు. ఇదే కట్టపైన ఎంచక్కా భవనాలు నిర్మితమైనా పట్టింపు లేదు. శిఖం భూమి కబ్జా అయినా ఎవరికీ పట్టింపు లేకుండా పోయింది. తూప్రాన్ డివిజన్ కేంద్రంలోనే ఇలా ప్రభుత్వ స్థలాలకు,కుంట శిఖం భూములు, మట్టి రక్షణ లేదంటే..ఇక గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాల పరిస్థితి ఎలావుంటుందో అర్థం చేసుకోవచ్చు. తక్షణమే కుంట కట్ట తవ్వకాలను ఆపేసి,మట్టి తరలింపు దారులు, అక్రమార్కులపై గట్టి చర్యలు తీసుకొని కుంట కట్ట ఆనవాళ్లను కాపాడాలని తూప్రాన్ పట్టణ ప్రజలు కోరుతున్నారు. తూప్రాన్ పట్టణ ప్రజలు కబ్జాకు గురైన స్థలాన్ని యధావిధిగా చేయాలని లేనియెడల కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి శిఖం భూమిని కాపాడాలని తూప్రాన్ పట్టణ ప్రజలు కోరుతున్నారు,ఇరిగేషన్ అధికారి వివరణ కోరగా డి ఈ శ్రీకాంత్ అవు సుల కుంట కట్ట తమ దృష్టికి రాలేదని తెలిపారు,



## ప్రతి మహిళకు... ఇందిరమ్మ చీరలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రసంగించారు. రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు ఇవ్వాలన్నదే సర్కారు లక్ష్యం అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఎంతగానో చైతన్యవంతులు అవుతున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ అంటే మన దేశానికి ప్రధానిగా ఉక్కు మహిళగా పేరు తెచ్చారని, ఒక మహిళగా దేశాన్ని ఎంతో సమర్థవంతంగా ముందుకు నడిపారని ఆయన గుర్తు చేశారు. గతంలో వైయస్ఆర్ ప్రభుత్వంలో సంఘాలు ఏర్పడ్డాయని, పావలా వడ్డీ కె రుణాలు ఇచ్చే శ్రీకారాన్ని వైయస్ఆర్ తీసుకువచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వడ్డీ రుణాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆయన అన్నారు. మళ్లీ 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వడ్డీ లేని రుణాలను తీసుకువచ్చిందన్నారు. సంగారెడ్డి జిల్లాకే వడ్డీ పైసలు 30 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. మన ప్రాంతంలో హైవేల ప్రక్కన సర్కారు భూముల ఉంటే అర్జీలు పెట్టుకున్న వారికి మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. జిల్లాకు రెండు లక్షల చీరలు వచ్చాయని, ఇంకా రెండు లక్షల చీరలు వస్తాయని ఆయన తెలిపారు. నాణ్యమైన చీరలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఏపీడి సూర్యరావు, డిపిఎం రమేష్ బాబు, తహసిల్దార్ మధుకర్ రెడ్డి, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు పెరీష, కోశాధికారి మీనా, ఏపీఎంలు దేవేందర్, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు



# మహిళాభివృద్ధికి పెద్దపీట

## మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

రామాయంపేట మేజర్ న్యూస్



మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నామని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.తెలంగాణ, మెదక్ మండలం పాతూరులో, రామాయంపేట లో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి. ఎమ్మెల్యే మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని. మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు.మహిళల ఆత్మగౌరవమే తమకు ప్రధానమని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. రైతులు పండించిన వరిని బోనస్ ఇచ్చి మరి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా ఇక్కడే బియ్యం చేసి పౌరసరఫరాల శాఖ చౌక ధర దుకాణాల ద్వారా నిరుపేదలకు ఒకరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఈ ఘనత ప్రజా ప్రభుత్వాని కే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు రమేశ్ రెడ్డి గజవాడ నాగరాజు దేమే యాదగిరి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ తో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం పై శిశుమందిర్ విద్యార్థులకు అవగాహన

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్



పర్యావరణ పరిరక్షణ కోసం పెద్ద శంకరంపేట శ్రీ సరస్వతి శివ మందిర్ లో ప్రధాన ఆచార్యులు లక్ష్మీనారాయణ ఆచార్య బృందం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.. శనివారం పేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో విద్యార్థులు పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా తరగతులకు చెందిన విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం కాగితపు పేపర్లతో చేది సంచీలను తయారు చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టవలసిన పలు అంశాలపై విద్యార్థులు చార్టులపై సందేశాత్మకంగా వివరించారు. పాఠశాలలో ఉన్న మొక్కల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు ను తొలగించడంతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య బృందం జైహింద్ రెడ్డి. శ్రీనివాస్. మాతాజీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతర కృషి.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్



మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళ సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను బలోపేతం చేసి కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్. తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం. ఇందిరమ్మ ఇల్లు.. ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధుసూదన్ జలాల్పూర్ నారా గౌడ్.. ఆర్యన్ సంతోష్ కుమార్. ఆసూరి మురళి పంతులు. కలాలి పెరుమాళ్ గౌడ్. దాచ సంగమేశ్వర్. గంగారెడ్డి. రాకంచెర్ల విట్టల్ ఆయ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడికి కేంద్ర మాజీ మంత్రి పరామర్శ

రామాయంపేట మేజర్ న్యూస్



ఫయోసిల్ శస్త్ర చికిత్స చేయించుకున్న మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు అమర్ సేనారెడ్డిని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ ఆదివారం సాయంత్రం తన స్వగృహంలో పరామర్శించారు. పయోసీల్ వ్యాధితో బాధపడుతున్న ఆయన ఇటీవల హైదరాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# మైక్రో ఫైనాన్స్ వేధింపులకు చెరువులో పడి మహిళ మృతి.

తూప్రాన్: మేజర్ న్యూస్

తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువులో వేధింపులకు భరించలేక మహిళా చెరువులో పడి వృత్తి ఆర్థిక ఇబ్బందులతో ఇన్స్టాల్మెంట్ కట్టకపోవడంతో తూప్రాన్‌లో మైక్రో ఫైనాన్స్, బంధన్ బ్యాంకు, ఫైవ్ స్టార్ బ్యాంకు ఏజెంట్లు వేధింపులకు గురి చేయడంతో తీవ్ర మనస్థాపానికి గురై మహిళ చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తూప్రాన్ లో చోటుచేసుకుంది. భర్త కుటుంబీకులు తెలిపిన ప్రకారం వివరాలు తూప్రాన్ కు చెందిన ఎన్నెల్లి కృష్ణ ఇల్లు నిర్మాణానికి మేడ్చల్ లోని ఫైవ్ స్టార్ మైక్రో ఫైనాన్స్ లో నాలుగు లక్షలు క్రిష్ బ్యాంక్ లు 70000 రూపాయలు రుణం తీసుకున్నానని భర్త కృష్ణ తెలిపారు .ఇంటి నిర్మాణం కోసం రెండు ప్రయివేటు బ్యాంకుల్లో లోన్ తీసుకున్న వరలక్ష్మి మేడ్చల్ లోని ఫైవ్ స్టార్ అనే మైక్రో ఫైనాన్స్ నుంచి 4 లక్షలు, క్రిష్ బ్యాంక్ నుంచి 70 వేల అప్పు తీసుకున్న వరలక్ష్మి క్రిష్ బ్యాంకులో 20 వేల రూపాయలు బకాయి ఉండటంతో ఆదివారం ఉదయం ఫైనాన్స్ ఏజెంట్లు ఇంటికి వచ్చి ఇన్స్టాల్మెంట్ మీరు డబ్బులు కట్టాలని లేనిచో ఇల్లు స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. దీనితో తీవ్ర మనస్థాపానికి చెందిన వరలక్ష్మి(35) ఆర్థిక ఇబ్బందులతో తాను కట్టలేకపోతున్నానని అనారోగ్య కారణాలతో చెల్లించలేకపోయానని వచ్చే నెలలో కడతానని చెప్పిన వారు వినలేదని డబ్బులు లేవని చెప్పగా వారు ఎంతకు వినకపోవడంతో డబ్బులు కట్టాల్సిందేనని లేకుంటే ఇల్లు స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. వారి హెచ్చరికలతో తన భార్య వరలక్ష్మి తీవ్ర మనస్థాపానికి గురై తనతో గొడవపడి ఇంట్లో నుంచి చచ్చిపోతానని బెదిరించి వెళ్లిందని ,వెంటనే తాను చుట్టుపక్కల వెతకగా ఎక్కడ కనిపించలేదని చెరువు వైపు వెళ్లిందని కొందరు వ్యక్తులు తనకు తెలుపగా తాను తన తమ్ముడు కలిసి చెరుకట వద్దకు వెళ్లగా చెరువులో అప్పటికే పడి ఉందని తెలిపారు. వెంటనే ఆమెను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాగా డాక్టర్లు చూసి చనిపోయిందని చెప్పారని భర్త కృష్ణ తెలిపారు. తన భార్య చావుకు కారణమైన మైక్రో ఫైనాన్స్ వేధింపుల నుండి తనకు రక్షణ కల్పించాలని తూప్రాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ

తూప్రాన్ మేజర్ న్యూస్

తూప్రాన్ మండలంలోని దాతరపల్లి, వెంకటరత్నాపూర్, నాగులపల్లి, ఘనపూర్, గుండ్రేడ్పల్లి, గ్రామాలలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాటు నర్సాపూర్ ఆవుల రాజిరెడ్డి తో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని రాబోయే రోజులలో ఎన్నికల ముందు హామీలు ఇచ్చినవి ఒక్కొక్కటిగా గ్యారంటీల్లో అమలు చేస్తున్నామని తెలిపారు, గత ప్రభుత్వం లాగా కాంగ్రెస్ ప్రభుత్వం కాదని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే సంక్షేమ పథకాల ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కోడిపాక నారాయణగుప్త, నాచారం ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్తా, ఏపీఎం వెంకటేశ్వర్లు, సి సి భాస్కర్ రెడ్డి , కృష్ణవేణి, హరిచంద్ర, మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ, మాజీ వార్డ్ నెంబర్ దుర్గం నగేష్, అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు,



# మహిళా శక్తి పథకం ద్వారా చీరల పంపిణీ



కొల్చారం మండలంలోని కిస్టాపూర్ రాంపూర్ రంగంపేట గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా తెలంగాణలో ఉన్న అన్ని వర్గాల మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. అందులో భాగంగా కొల్చారం మండలంలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యుల సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మహిళ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు ఆదివారం అందించడం జరిగిందిఇందిరమ్మ చీరల పట్ల అన్ని గ్రామాలలో మంచి స్పందన లభించడం జరిగింది మహిళలు అందించిన చీరలు చాలా నాణ్యతగా ఉన్నాయని వాళ్ళు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కి ఇన్చార్జ్ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలుపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులవారి మల్లేశం గౌడ్ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి కిష్టాపూర్ రాంపూర్ రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ జంగిటి నాగరాజు గౌండ కృష్ణ మాజీ సర్పంచులు రాంరెడ్డి బండి సుజాత రమేష్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొమ్మల రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది శ్రీనివాస్ నవీన్ అక్యం శ్యామ్. వెంకట్ గౌడ్ యాద గౌడ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అల్లి చందు సేవాదళ్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ జయరాజ్ గౌడ్ రాజు పెద్ద ఎత్తున రాంపూర్ కిష్టాపూర్ రంగంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.**

**జిల్లాలో డ్వాక్రా మహిళలకు రూ. 590 కోట్ల రుణాల పంపిణీ.**

**రూ. 32 కోట్ల వడ్డీ రాయితీ పంపిణీ.**

**18 సంవత్సరాల పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ.**



**సంగారెడ్డి మేజార్ న్యూస్ ప్రతినిధి....**

మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంగారెడ్డి కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షత న జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికిటీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 1990లో మొదలైన మహిళా సంఘాల గ్రూపులు కాల క్రమంలో 2004, 2014 మధ్య పావల వడ్డీ లేని రుణాలు అందించింది,ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఆర్థికంగా ఎదిగేలా చేయడం కోసం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధి కోసం అనేక రకాల కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలలు సోలార్ ప్లాంట్లు, మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, బస్సుల కొనుగోలు వంటి పలు వ్యాపారాల్లో మహిళా సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా వేలాది మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని చెప్పారు."ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ల కంటే శ్రేష్ఠం. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.ముఖ్యంగా మహిళలకు విద్య అవకాశాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే వారి కుటుంబం బాగుపడుతుందని కుటుంబాలు బాగుపడతే గ్రామాలు బాగుపడతాయి అని దామోదర్ రాజనర్సింహ అన్నారు. తెల్ల రేషన్ కార్డులో పేరు నమోదై ఉండి పార్టీలతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.సందర్భంగా టి జి ఐ సి చైర్మన్ మహిళలను అన్ని రకాలుగా ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని ఆమె సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా కలిగిన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్,జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అంజయ్య, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి అడిషనల్ డిఆర్డిఓ సూర్యారావు, జిల్లామహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.





# అదృశ్యమైన వ్యక్తి శవం లభ్యం

## విచారణ చేపట్టిన పోలీసులు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని మాధవాని కుంటలో అదృశ్యమైన వ్యక్తి శవం లభ్యమైన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. కేసు వివరాలను సీఐ ఎం.రవీందర్ రెడ్డి వెల్లడించారు.



మృతుడు రాజాసింగ్ తండ్రి ఇందర్ సింగ్ (30) 20.11.2025న మల్లారెడ్డి హాస్పిటల్ కి వెళ్తా అని చెప్పి ఇంటి నుండి బయలుదేరినాడు కానీ హాస్పిటల్ కి వెళ్ళలేదు. తర్వాత తన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికిన అతని ఆచూకీ దొరకకపోవడంతో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో కేసు మిస్సింగ్ కేసు పెట్టినారు. తర్వాత బొల్లారం పోలీస్ స్టేషన్కు రాగా ఇక్కడ అతని కారు చూసి అతని సోదరుడు గుర్తుపట్టగా అయితే 20/11/2025 రోజు రాత్రి మృతుని, ద్విచక్ర వాహనం యాక్సిడెంట్ కాగా అక్కడ పోలీసు వారు వెళ్లగా వాళ్లు పారిపోయారని తెలియగా అట్టి వ్యక్తి గురించి పోలీస్ వారితోపాటు కుటుంబ సభ్యులు వెతికారు. కానీ అతని ఆచూకీ దొరకలేదు తరవాత ఆదివారం ఉదయం మృతుడి శవం బొల్లారం మాధవాని కుంటలో తేలింది. ఈ విషయం కుటుంబ సభ్యులు తెలుపగా వారు ద్విచక్ర వాహనం యజమాని ఎర్రోళ్ల ప్రవీణ్ పై అనుమానం వ్యక్తం చేసినారు . రెండు రోజులుగా కనిపించకుండా పోయిన వ్యక్తి కుంటలో శవంగా తేలాడు. ఘటన స్థలాన్ని జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రఘునందన్, పటాన్ చెరువు డి.ఎస్.పి ప్రభాకర్, సి ఐ లు సందర్శించారు. పోలీసులు శవాన్ని కుంటలోంచి తీసి విచారణ చేపట్టారు. మృతుడు ఎల్లమ్మ బండకు చెందిన రాజాసింగ్ (30) గా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటన ఎలా జరిగిందో ఇన్స్పెక్టర్లు విచారణ ప్రారంభించారు. మృతదేహం లభ్యమైన సంఘటన తెలుసుకున్న సిక్కులు బంధువులు ఘటనస్థలికి తరలివచ్చారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసుకు సంబంధించి పోలీసులు సంయుక్త విచారణ చేపట్టారు. మృతుడు సోదరుడు గోపి సింగ్ తండ్రి ఇందర్ సింగ్ ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేయడం అయినది. అయితే మృతుడు రాజాసింగ్ పాత నేరస్తుడు అతనిపై జగదిరిగుట్ట, జీడిమెట్ల, కూకట్పల్లి, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 20 దొంగతనం కేసులు మృతుడు రాజా సింగ్ పై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.